
# ఆమె

కథ

ఆమె ఎవరో నాకు తెలియదు. కాని, ఆమెతో నా పరిచయం చాలా విచిత్రంగా జరిగింది అసలు దాన్ని పరిచయం అని కూడా చెప్పలేము కాని, ఆ తర్వాత ఆమె నేను చిత్ర విచిత్రంగా కలుసుకుంటూనే ఉన్నాం. ఆ రోజు ఏం జరిగిందో ఆ రోజు గాంధీ జయంతి అనుకుంటాను నా మనసు నిలవడం లేదు తాగటానికి ఉవ్విళ్ళూరుతున్నాను. ఎలాగైనా సరే ఎక్కడో చోటికి వెళ్ళి తాగాలి ఇంట్లో తెచ్చి పెట్టుకుని తాగాలంటే భార్యపోరు ఆమె ఒక రోజు చెప్పనే చెప్పింది మీకు అలవాటు ఉందని నాకు తెలీదుకాని ఇంట్లో ఆదరిద్రాన్ని తెచ్చి పెట్టుకుని తాగవద్దు" అప్పట్నుండి బైటే తాగి ఇంటికి రావడం అలవాటు చేసుకున్నాను. అదిచెడు అలవాటే కాని, ఒక్కసారి రక్తాన్ని మరిగిన పులిలా నా మనసు నా మాట వినడంలేదు.

ఎం. దాక్షాయణి



ఉదయం నుండి బెల్ట్ షాపులు బార్ అండ్ రెస్టారెంట్లు మూలపడి ఉన్నాయి. ఒక మహాత్ముని పుట్టిన రోజు కాబట్టి మాంసం మధిర అమ్మకూడదని గవర్నమెంట్ ఆర్డరట. గవర్నమెంట్ ఆర్డర్లు ఎక్కడ ఏవేవి సరిగ్గా అమలు ఔతున్నాయో తెలీదుకాని ఇది మాత్రం బాగానే కనబడింది కాని, అలవాటు పడ్డ నేను అన్వేషణ సాగించాను. ఊరికి దూరంగా ఒక చిన్న వైన్ షాప్ కనబడింది ఆనందంతో నా అడుగులు శరవేగంగా పడ్డాయి. వాళ్ళు రండిసార్ త్వరగా రండి ఏ సంఘాలవాళ్లయినా చూస్తే మాకు చాల సమస్య ఆహ్వానించారు. మెయిన్ డోర్ కొద్దిగా తెరిచి

నేను లోపలికి వెళ్లగానే తలుపులు మూసుకున్నాయి. ఒక్క స్కాచ్ ఫుల్ బాటల్ ఆర్డరిచ్చాను. నాలాంటి మందుబాబులు తాగుతూ మహదానందం చెందుతూ వాళ్లలోకంలో వాళ్ళున్నారు బేరర్ గ్లాస్, బాటల్, సోడా నా ముందుంచి వెళ్ళి పోతూ" ఇంకేమైనా కావాలాసార్" వినయంగా అడిగాడు "ఒక ప్లేట్ చిప్స్, ఒక ప్లేట్ చాప్స్" వినయంగా తలూపి కావాల్సింది తెచ్చాడు ఆనందంతో అపుడే రా తాగిన నేను మరికాస్త గ్లాసులో వంచుకుంటుంటే ఒకటే కలకలం నాలుగైదు స్త్రీ స్వరాలు వాగ్వివాదం చేస్తున్నాయి. విషయం అర్థం కాలేదు బేరర్‌ను అడిగాను ఏమిటి ఎవరు అరుస్తున్నారు ఎవరో స్త్రీ జనచైతన్య సంఘం వాళ్ళటసార్ ఈ రోజు పూర్తిగా షాప్ మూసెయ్యాలి ఎందుకు తెరిచినారు అని అడుగుతున్నారు సార్? తెరిస్తే వాళ్ళ



పాపెట్మవ్ం పోయిందట నా గొంతులో అవహేళన నాకేత తెలుస్తోంది. తెరవ కూడదం టసార్ రాత్రి పన్నెండు వరకు వెంటనే మూసె య్యమంటున్నారు నా ఆనందం మీద ఎవరో నిప్పులు పోసినట్లు నా క్కోపం ఎగదన్నుకుకొచ్చింది. ఇంతలో వాళ్ళే తలుపులు తోసుకుని లోపలికొచ్చేశారు హలో సార్ దయ చేసి బైటకు వెళ్ళిపొండి ఈ రోజు మహాత్ముడి పుట్టిన రోజు ఆయన జాతిపిత ఆయనను కాస్త గౌరవిం చండి మాటేబుల్ పైనున్న సరంజామ ఎత్తిపారేయ్యడానికి నాముందుకి వచ్చింది "ఆమె" అప్పుడు చూశాను తనని గొప్పతో వెలిగి పోతోంది ఆమె మొహం నా కోపం ఎప్పుడు ఎలా చల్లారి పోయిందో నాకే తెలియదు. నేత చీరలో పెద్దబొట్టుతో ఇది అని చెప్పలేని గొప్పతేజస్సుతో ఆమె మొహం వెలిగిపోతోంది. ఆమె ఆమె అనుచరులు మేము డబ్బుపెట్టి తెప్పించుకున్న సరంజామ పారేసి మమ్మల్ని బైటకి నెట్టేస్తుంటే ఎలా బైటపడ్డామో ఎపుడు బైట పట్టాడో గుర్తుకు లేదు.

ఇంకొకసారి అలాగే ఆ రోజు చాచా నెహరూ పుట్టిన రోజుట ఊరికి దూరంగా ఉన్న ఒక వైన్ షాపులో తాగుతూ కూర్చున్నాను ఆమె ఆమె బృందం వచ్చేసింది. ఆమె కనబడితే ఆమెను చడామడా తిట్టాలని నిశ్చయించుకున్న ఆమె కనబడగానే ఏమి చేయలేని నిస్సహాయతతో ఆమెను ఎదురించలేక చూస్తుండిపోయాను. కాని ఇంటికి

వెళ్ళగానే నా మీద నాకే కోపం, అసహ్యం కలుగుతున్నాయి ఎందుకు నేను డబ్బు పెట్టి కొనుక్కున్న వస్తువులు ఆమె పారవేస్తుంటే చూస్తు ఊరుకుంటున్నాను. ఏమిటీ నిస్సహాయత? ఇక ఇలా ఊర్కోకూడద అమెను ఏదో ఒకటి చేయాలి? ఏం చేయాలి? అదే బాటల్‌తో మొహం పగల గొట్టాలి.

ఆ తర్వాత ఆతర్వాత మనస్సు ఎలా చెబితే అలా చేయాలి ఐనా ఈ మహిళాలకెందుకు ఈ సంఘాలు ఇంటిపనులు చేసుకోకుండ వీళ్ల సొమ్మేమ్ పోతుంది పోయేది మాసొమ్ముకదా ఈసారి రానీ ఏమ్ చేస్తానో నాకున్న ఒకేఒక ఆనందం నా డబ్బుతో నేను తాగడం బహుశా రోజు తాగకపోతే నాకు ఏమితోచదు తాగితే ఒక దివ్యానుభూతి ఆ రోజు పరిపూర్ణమైనట్లుమ రో రోజుకిఆనందంగా స్వాగతం పలుకుతాను అసలు ఈ తాగడం ఎలా అలవాటయ్యిందో సరిగ్గా గుర్తు రావడంలేదు "స్నేహితులు అలవాటు చేశారు" అంటారు చాలా మంది ప్రేమబెడిసికొడితే అలవాటయ్యింది మరికొందరి అభిప్రాయం నీ కోసం నీవు తాగు కారణాలు అవసరం లేదు రోజు అన్నం నీళ్ళు ఎలా అలవాటుగా తింటామో అలా తాగు అన్నది నానినాదం.త ఇంతకీ నేనెవర్ని బలవంతం చేసి ఈ అలవాటు చేయలేదు ఎవరికంపెనీ అడుగను ఎవర్ని కంపెనీ ఇమ్మనను, నాకు నేనే కంపెనీ నా తాగడం నాకు ఆనందం తాగకపోతే ఆరోజు ఏదో విషాదం.

సాయంత్రం కాగానే నేను తాగుతూ మామూలుగా నా జీవితాన్ని నేను ఎంజాయ్ చేస్తున్నాను. నా భార్యా పిల్లల ప్రపంచం వేరు నా ప్రపంచం వేరు. వాళ్ల ప్రపంచంలో నేను అడుగుపెట్టను నా ప్రపంచంలో అడుగుపెడితే ఊర్కోను. మనుషులు విచిత్రమైన వాళ్ళు నేను ఎవరి ఎవరిగురించి పట్టించుకోక పోయిన నా గురించి పట్టించుకునే వాళ్ళున్నారు. అసహ్యించుకునేవాళ్ళున్నారు. నా భార్య సరేసరి నన్ను అసహ్యంగా చూస్తుందే తప్ప నేనెందుకు తాగుతున్నానని ఆమె ఏ రోజు అడగలేదు భయమా కాదు అవసరం లేదనుకుందో నేను మారనని అనుకుందో? మారాలని నేను అనుకున్నానా? నో మారాల్సిన అవసరం ఏముంది? కాని ఉందని ఆమె నొక్కి వక్కాణిం చింది ఎంత ధైర్యం నా మనసు బాధగా మూల్గింది.

ఇంకొన్నాళ్ళు కాదు కాదు ఇంకో రెండు నెలలు చాలా సాధారణంగా గడచిపోయాయి. ఈ లోనా ఏ మహాత్ముడి జయంతి వర్థంతి ఏదిరాలేదు. సాయంత్రం కాగానే నేను తాగుతూ మామూలుగా నా జీవితాన్ని నేను ఎంజాయ్ చేస్తున్నాను. నా భార్యా పిల్లల ప్రపంచం వేరు నా ప్రపంచం వేరు. వాళ్ల ప్రపంచంలో నేను అడుగుపెట్టను నా ప్రపంచంలో అడుగుపెడితే ఊర్కోను. మనుషులు విచిత్రమైన వాళ్ళు నేను ఎవరి ఎవరిగురించి పట్టించుకోక పోయిన నా గురించి పట్టించుకునేవాళ్ళున్నారు. అసహ్యించుకునేవాళ్ళున్నారు. నా భార్య సరేసరి నన్ను అసహ్యంగా చూస్తుందే తప్ప నేనెందుకు తాగుతున్నానని ఆమె ఏ రోజు అడగలేదు భయమా కాదు అవసరం లేదనుకుందో నేను మారనని అనుకుందో? మారాలని నేను అనుకున్నానా? నో మారాల్సిన అవసరం ఏముంది? కాని ఉందని ఆమె నొక్కి వక్కాణించింది ఎంత ధైర్యం నా మనసు బాధగా మూల్గింది. ఇందులో ధైర్యం ఏం లేదు జీవిత విలువలు తెలుసుకో నా జీవితాన్ని నా ఆరోగ్యాన్ని చక్కదిద్దుకో అన్నది ఆమె.

అదెలా జరిగిందంటే ఆ రోజు గాంధీ మహాత్ముడి వర్థంతి అట మామైలూ మాంసం మధిర అమ్మకూడదు. మేము ఊర్కుంటామా అన్వేషణ సాగిస్తాము. అన్వేషణ ఫలిస్తుంది. ఆనంద డోలికల్లో ఊగేటపుడు ఆ డోలిక నుండి తోయబడుతాము కాని ఈసారి తోయ బడకూడదు, తోయాలి. చంపెయ్యాలనుకున్నాను. కాని, ఆమె వచ్చింది సరాసరి నా దగ్గరికే బాటిల్ తీసుకుని విసరెయ్యడానికి ప్రయత్నించింది ఒక్కటిచ్చాను చెంపమీద చిర్నమవ్వునవ్వింది ఆగావేమ్ మరో చెంపపగులగొట్టు మరో చెప్పు చూపించింది. చిత్రం ఆమె కనబడితే ఏదేదో చెయ్యాలని అనుకున్న నేను ఏమిచెయ్యలేక డీలాపడి పోయాను. ఆమె నవ్వింది. ఆ నవ్వు భక్తుణ్ణి చూసిన భగవంతుడు నవ్వే నవ్వులా ఉంది. అల్లరిచేసే అబ్బాయినిచూసి తల్లి నవ్వే నవ్వులా వుంది ఏది పట్టనట్టు పరుగులు తీసే పిచ్చి వాణ్ణి ఏదైనా అదృశ్యశక్తి జ్ఞానబోధ చేస్తే వచ్చే నవ్వులాంటిది, అది పవిత్రమైన నిర్మల మైన నవ్వు.

ఏమిటది ఎన్ని అనుకున్నాను నా ఆనందం పాడుచేసే రాక్షసి అని తనను ఈసారి గోలచేస్తే తాగ నివ్వకపోతే తనను చంపెయ్యాలని ఎన్నో అనుకున్న నేను ఆమెనవ్వు చూస్తూ చిత్రంగా అలాగే ఉండి పోయాను. తను నా జీవితంలో ఎందుకు అడుగుపెట్టిందో తన రాక నా జీవితాన్ని ఎలామార్చేస్తుందో అపుడు నాకు తెలియలేదు. ఆమెనా పాలిట దేవత నన్ను మనిషిని చేసిన దేవత ఔను ఈ తాగు బోతును మనిషిని చేసిన దేవత


ఎందుకుతాగుతున్నావు? ఐదారు మంది ఆడపిల్లు న్నారా ఊహు తల ఊపాను. పెళ్ళికాని చెల్లెళ్ళున్నారా మళ్ళీ తలూపాను. ఆరోగ్యం గురించి భయంలేదా మళ్ళీ తల ఊపాను సంఘం గురించి నీ గురించైనా భయంలేదా?

చిత్రంగా ఉంది ఆమె బాటల్ పారేసిన నాకుఆమెపైన కోపం రాలేదు ఆమె ఇంకొక మాట చెప్పింది నా గురించి నీకు తెలుసా తెలీదు అన్నట్టు తలూపాను నా గురించి నీకు చెప్పాల్సిన అవసరంలేదు కాని. వింటే నీవు నా జీవితాన్ని నీ జీవితంతో అవలోకనం చేసుకుంటావేమో అని చెబుతాను నిన్ను బాధపెట్టను లే కట్టి కొట్టి తెచ్చె పద్ధతిలో చెబుతాను విను మానాన్న తాగుబోతు...మామూలు తాగు బోతు కాదు పచ్చి తాగుబోతు ఒక రోజు పనిచేసి కూలినాలి చేసిన డబ్బు ఎక్కడో మా అన్న మా అమ్మ దాచిపెట్టారని గుడిసెకు తలుపేసి నిప్పంటించి మానాన్న వెళ్ళిపోయాడు అంతే మా అమ్మ అన్న సజీవదహనం అయిపోయాడు ఆ సమయంలో నేనెక్కడున్నానో తెలీదు కదూ మా ఇంటి వద్ద ఒక స్మశానం ఉండేది దానిబైట రెండు పెద్ద దీపపు స్తంభాలుంటే కాసేపు చదువుకుందామని అక్కడికి వెళ్లాను వెళ్ళివచ్చేసరికి ఈ సంఘటన జరిగిపోయింది.

అంతే ప్రపంచం అంతా నాకు శూన్యం అయిపోయింది ఏం చేయాలో అర్థం కాలేదు ఒక మహాను భావుడు నన్ను చదివించాడు నాఖర్చంతా భరించాడు ఒక సంబంధం చూసి పెళ్ళి చేశాడు అక్కడ మళ్ళీ తాగుబోతు నాకు భర్తరూపంలో తగిలాడు ఎంత చెప్పిన తాగడం ఆపలేదు. నీకేమ్ తక్కువ చేశాను నీ పనేమో చూసుకో నాకు అడ్డురావద్దు అన్నారు అలా ఓ రోజు తాగివస్తూ వస్తూ లారీ కిందపడి పోయారు అందుకే అప్పట్నుండి తాగుబోతులని మార్చాలని కనీసం దేశానికి

సంబంధం. ముఖ్యమైన రోజులలో దేశనాయకుల పుట్టిన రోజునాడు ఆషాపులు మూయించాలని కంకణం కట్టు కున్నాను అర్ధమైందా అర్ధమైంది కాని, అది అది అంత ఈజీ మానెయ్యడం కాదు ఖచ్చితంగా కాదు కాని సంకల్పం ఉంటే సాధ్యం కానిది ఏదీకాదు

కాని నీవు మానెయ్యగలవని అది నీకు చేత ఔతుందని నేను నమ్ముతున్నాను" అంది ఆమె చిర్నవ్వుతో. ఆ చిర్నవ్వు నన్ను వెంటాడుతూనే ఉంది ప్రయత్నించాలి ఔను అది ప్రయత్నిస్తే వీలుకానిదా మాటలు కాదు చేతల్లో పెట్టడం చాల కష్టమైంది. ఎన్నో ఏళ్ల ఆ అలవాటు ఒక్కసారిగా పోతుందా ఒక్కసారిగా కాకపోవచ్చు కాని క్రమేపీ పోవచ్చు కదా మొట్టమొదటిసారిగా ఆ రోజు సాయంత్రం నేను బార్‌కు పోకుండ ఇంట్లో ఉండి పోయాను, నాకు ఫ్లూట్ వాయించటం వచ్చు. అది కాస్సేపు వాయిస్తే ఔను వాయించాలి.



వెతకడం మొదలెట్టాను ఎక్కడో అల్మారాలో ధూళిలో పడివుంది బైటకి తీసి శుభ్రంగా తుడిచాను. చేతులు కడుక్కుని 'దారిచూపిన దేవత' పాట ఫ్లూట్ ద్వార బైటకి వచ్చింది అంతే గోపాలుడి వేణునాదం విన్న గోపికల్లాగ నాభార్య పిల్లలు పిల్లల స్నేహితులు వచ్చికూర్చున్నారు. పాట కాగానే చప్పట్లు ''ఎక్సలెంట్.. ఎక్సలెంట్'' నా భార్య నోటి ద్వారా అభినందన పిల్లలంతా వావ్ డాడీ డాడీ ఇంకొక పాట డాడీ అన్నారు మళ్లీ ఫ్లూట్ అందుకున్నాను ''ఎవరివో... నీవెవరివో'' ఫ్లూట్ మీద పలికించాను ఆ తర్వాత ''ఎవరో రావాలి'' ఇలా మంచి మంచి క్లాసిక్ సాంగ్స్ ఫ్లూట్ మీద పలికించేస్తున్నాను. అభినందనల వర్షంలో తడసిపోతున్నాను. ఆ రోజు అలా గడచిపోయింది మధ్య మధ్యలో పెదాలు తడారి పోతున్నాయి. ఏదో కావాలని పిస్తోంది ఏదో తాగాలన్పిస్తోంది ఎన్నో ఏళ్ల అలవాటు. కాని, ముందు నా వాళ్లు నాకిచ్చిన ప్రోత్సాహం నాలిలో కొట్టుకుపోతుంది. అలా పెరిగిన నా వాల్యు తగ్గడం నాకిష్టం లేదు. దాన్ని మళ్లీ చేతులార చెడగొట్టుకోడం నాకిష్టం లేదు.

గంట తర్వాత ఏదో గుర్తుకు వచ్చినదానిలా నా భార్య ఏమండి వంట చేయడం మరచిపోయాను ఉండండి చిటికెలో చేసేస్తాను అంది వద్దు...వద్దు ఇపుడు అవన్నీ పెట్టుకోవద్దు బైట తినేసివద్దాం సరేనా ఈ మాటలు అన్నది నేనేనా నాకే ఆశ్చర్యం అందరి మొహాల్లో ఆశ్చర్యంతో కూడిన ఆనందం. ఒక్క రోజు నేను తాగకపోతే ఇంత ఆనందంగా వుంటుందా?

గంట తర్వాత ఏదో గుర్తుకు వచ్చినదానిలా నా భార్య ఏమండి వంట చేయడం మరచిపోయాను ఉండండి చిటికెలో చేసేస్తాను అంది వద్దు...వద్దు ఇపుడు అవన్నీ పెట్టుకోవద్దు బైట తినేసివద్దాం సరేనా ఈ మాటలు అన్నది నేనేనా నాకే ఆశ్చర్యం అందరి మొహాల్లో ఆశ్చర్యంతో కూడిన ఆనందం. ఒక్క రోజు నేను తాగకపోతే ఇంత ఆనందంగా వుంటుందా? కాని, ఆ కోరికను అణుచుకోవడానికి నేను చాల బాధపడుతున్నాను. తప్పదు ఈ ఆనందం శాశ్వతంగా చేసుకోవాలి.

వెళ్ళి పైజామ జుబ్బా వేసుకుని మొహం కడుక్కుని లైట్‌గా పాండ్స్ పౌడర్ పూసుకున్నాను నాభార్య తెల్లని వెంకటగిరి చీర కట్టుకుని జాబులుతురుముకువచ్చింది. పిల్లలు కడిగిన మల్లెపూలులాగ తయార య్యారు అందరం కలిసి నాబైక్ మీద వెళ్ళి వెజిటేరియన్ హోటల్లో ఫుడ్ తిన్నాము. పిల్లలు నిద్రకు వచ్చేశారు వాళ్లను జాగ్రత్తగా హేండిల్ చేసుకుని ఇంటికి తెచ్చి పడుకోబెట్టాను. నాభార్య నేను కబుర్లు చెప్పుకుంటూ నిద్రపోయాము. ఇలాంటి ఒక రోజు గురించి నేను ఆలోచించక అందరిలో తప్పులు వెదకుతూ గడిపేశాను. ఈ రోజే నా జీవితం మొదలైనట్లుంది.

ఆఫీసులో కూడ ఎపుడుగడ్డంతో డల్‌గా విసుక్కుంటూ జాబ్ చేసే నన్ను చూసిన అందరూ ఆ రోజు ఆశ్చర్య పోయారు. ఎందుకంటే గడ్డం చేస్కుని నీట్‌గా టక్ చేస్కుని టైమ్‌కు వెళ్లాను. అదే అందరి ఆశ్చర్యానికి కారణం. నాలో ఈ మార్పు ఎలా వచ్చిందో వాళ్ళకు అర్థంకావడం లేదు. అలవాటైన తాగుడు రెండ్రోజుల నుండి లేకపోయే సరికి తలలో సన్నగా నొప్పి, వేళ్లు వణుకుతున్నాయి. ఒక వేడికాఫీ తెప్పించుకుని ఒక అనాసిన్ వేసు కున్నాను. ఛేర్ మీద వెనక్కువాలి ఓ ఐదు నిమిషాలు కణతలు నొక్కుకునేసరికి తలనొప్పి నెమ్మదించింది.

సాయంత్రం ఇంటికి వెళుతూ జస్ట్ ఒక్కపెగ్ తీసుకుందామా అన్పించి బార్‌కి వెళ్లాను. ఆర్డరిచ్చాను. స్కాచ్ నా ముందుకి వచ్చేసింది గ్లాస్ పెదాలవద్దకు రాగానే హఠాత్తుగా చెంపమీద ఎవరో ఈడ్చి కొట్టి నట్లు చెయ్యిదించేశాను. నో కష్టమో నష్టమో ఇక తాగలేను నా చేతకాదు. ఈ అలవాటు మొదలు పెడితే నాకు పశువుకి తేడాలేదు. ఔను ఇకనేను తాగను. ఆమె చెప్పిన ఆ మాట నేను బ్రతికి ఉన్నంత వరకు మీరలేను. తను నాకు మార్గ దర్శకం చేసింది. డాక్టర్ వ్రాసిచ్చిన మెడిసన్స్ మొదలుపెట్టాను నా ఆరోగ్యం క్రమేపీ కుదుటపడుతోంది నాలోవచ్చిన ఈ మార్పు ఇంట్లో ఆఫీసులో నాకు గౌరవాన్ని తెచ్చి పెడుతోంది.

ఇపుడు నాకు ఇంకొక లక్ష్యం నా ముందుంది. ఆమెలాగే దేశనాయకుల పుట్టిన రోజులనాడు, ఇండిపెండెన్స్‌డే, రిపబ్లిక్ డేలాంటి ముఖ్యమైన రోజులలో నేను రాత్రి లోపలో ఎవరైనా బ్రాంది షాపులు తెరిస్తే అది మూసే వరకు అక్కడే నిలబడి మూయించే వరకు వెళ్లను. ఒకవేళ నేను వెళ్లాక తెరిస్తే వెంటనే ఆ విషయం తెలుసుకుని మళ్లీ వెళ్లి శాంతియుతంగా మూయిస్తాను. మనిషిగా పుట్టాక ఒక మంచి పని మన వలన జరిగి నలుగురి నోళ్లలో మారిన మనిషి అన్పించుకుంటే అంతకంటె కావాల్సింది ఏమలేదేమో...ఇదినా అభిప్రాయం ఈ అభిప్రాయానికి బలం శక్తి ''ఆమె''...ఔను ''ఆమె...''

●